# విషువత్ - దర్శనము

మోక్షమును అందించు సూర్య తత్వము మనిషిలో *సహస్రారము* నందు కలదు. అది *సహస్రారము* నుండి *మూలాధారము* వరకు నిలువుగా ప్రకాశవంతమైన వజ్రకాంతిని పోలిన తెల్లని కిరణము వలే వ్యాపించి యుండును. విషువత్‌దినమున సూర్యకిరణం భూమధ్యరేఖ మీదుగా వెళుతుంది. భూమిపై మనిషి నిలువుగా ఉండే జీవి కనుక, భూమధ్యరేఖపై నిలుచున్నప్పుడు సూర్యకిరణం అతని తలపై తూర్పు నుండి పడమరకు వెళుతుంది. మనిషిలో తల నుండి పాదాలకు, అనగా *సహస్రారము* నుండి *మూలాధారమునకు* సూర్యకిరణము ప్రసరించి అతనిని కుడి, ఎడమలుగా విభజిస్తుంది. విషువత్‌దినమున తను భూమధ్యరేఖపై నిలుచున్నట్లు ఊహించిన వానికి ఇది నిజము.



విషువత్‌దినమున నిలువుగా యున్న తెల్లని కాంతిని(సూర్య కిరణం) సుషుమ్న యందు దర్శించి అనుభూతిని చెందవచ్చును. అటువంటి దర్శనము, అనుభూతి సాధకునికి తనయందు ప్రజ్ఞా పదార్థములను సమన్వయము చేయగల సామర్థ్యము నందించును. *మూలాధారము* నుండి *సహస్రారము* వరకు, మరియు *సహస్రారము* నుండి *మూలాధారము* వరకు వజ్రకాంతి వంటి సూర్య కిరణమును దర్శించి "Equator Equal" అను మంత్రమును ఉచ్చరించవలెను. అటువంటి దర్శనము విషువత్‌దినమున సులభము. ఆత్మ అనబడే అంతర్పురుషుడు *సహస్రారము* నుండి *మూలాధారము* వరకు గల సుషుమ్న మార్గములో వెన్నముక యందలి శక్తిగా గద రూపములో యున్నది. సుషుమ్నయే ప్రకాశవంతమైనది, విషువత్‌దినమున ధ్యానించిన సూర్య కిరణము ఆ ప్రకాశమును దృఢపరచును.

ఆత్మగా అంతరాంతరాళములో నివసించే పురుషునియొక్క నివాసము సుషుమ్న, అది "ప్రకాశవంతమైన నీలివర్ణపు తెల్లని కిరణముచే" చుట్టబడి, అపై "బంగారు వర్ణముచే" చుట్టబడి యున్నట్లు గ్రహించవలెను. విషువత్‌దినమున భూమికే ఉపదేశము జరుగును కావున, ఈ దర్శనము ఆ రోజున ప్రత్యేకముగా సూచించబడినది. సూర్యకిరణము భూగోళమును ఉత్తర, దక్షిణార్ధములుగా విడదీయును, మానవుడు నిలువుగా ఉన్న జీవుడైనందున కిరణము తల పైనుండి వెన్నెముక చివరి వరకు వెళ్ళును. ఇది మానవునిలోని శక్తులకు

సమత్వమును, సంబంధిత సమతుల్యతను కలిగిస్తుంది. ఆధ్యాత్మికంగా చెప్పాలంటే, విషువత్‌దినము యోగము యొక్క రోజు. మూడు రోజుల పాటు అదే భావనతో కూడిన ధ్యానము నందు ఉండుటకు ప్రయత్నించవలెనని చెప్పటమైనది.

**విషువత్ ప్రార్ధన:**

*Equator equal*
*Male-Female equal*
*Spirit and Matter equal*
*Right and Left equal*
*Day and Night equal*
*Obverse and Reverse equal*
*Opposite angles are equal*

*భూమధ్యరేఖ సమము*

*పురుషుడు-స్త్రీ సమము*

*ప్రజ్ఞ పదార్ధము సమము*

*కుడి ఎడమలు సమము*

*పగలు రాత్రి సమము*

*ముందు వెనుకలు సమము*

*వ్యతిరేకమైన కోణాలు సమము*

ఉత్సాహవంతమైన సాధకులు కోరినంత బంగారు మరియు వజ్ర కాంతులను పొందుగాక. సామ్యము వర్ధిల్లు గాక. ధర్మము వర్ధిల్లు గాక